క్లుప్తంగా

జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న జిన్నారెడ్డి ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని ఎల్బీనగర్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి 500 మంది నిరుపేదలకు ఫౌండేషన్ తరపున నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి వీరారెడ్డి, ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ పాష, శివనాయక్, జంపాల శ్రవణ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, సతీష్, జాన్సీ, శివ, శంకర్, సలీం ఉన్నారు.

ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగింపు

కోదాడరూరల్ : మండల పరిధిలోని అడ్లూరు గ్రామ ఉపసర్పంచ్ పదవి నుంచి లచ్చిరెడ్డిని తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ గ్రామ సర్పంచ్ ఇటీవల మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న లచ్చిరెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడం ఇష్టం లేని మరోవర్గం వార్డు సభ్యులు గత నెల 31న అవిశ్వాసం ఏర్పాటు చేశారు. 8 మంది వార్డు సభ్యులున్న పాలకవర్గంలో ఐదుగురు లచ్చిరెడ్డికి వ్యతిరేకంగా చేతులెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీఓ కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపడంతో వారి ఆదేశాలకు మేరకు లచ్చిరెడ్డిని పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తిరిగి రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఉపసర్పంచ్‌ను ఎన్నుకోనున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

నేరేడుచర్ల : గరిడేపల్లి మండలం సోమారం గ్రామానికి చెందిన 50 కాంగ్రెస్ కుటుంబాలు మంగళవారం నేరేడుచర్ల బీఆర్‌ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ అనంత్ శ్రీను, వస్కుల సుదర్శన్, జగతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు ప్రపంచ స్థాయికి ఎదిగేలా అధ్యాపకులు, ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కళాశాల, పాఠశాలల, ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలల బోధన సిబ్బందితో విద్య ప్రమాణాల పెంపుపై సమీక్ష సమావేశాన్ని మంగళవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో నిర్వహించారు. మున్సిపాలిటీల అధ్యక్షులు అర్చన రవి, జయబాబు, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, ఎం.పార్వతి, పి.సుజాత, డీసీసీబీ డైరెక్టర్ రంగా చారి, జెడ్పీటీసీ కె.సైదిరెడ్డి, ఎంఈఓ సైదానాయక్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, జీహెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి మైహోం పరిశ్రమ విరాళం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయస్వామి దేవాలయం నిర్మాణానికి మైహోం సిమెంట్ పరిశ్రమ హెడ్ శ్రీనివాసరావు, జీఎం నాగేశ్వరరావు, అడ్వైజర్ జగనాథరావులు మంగళవారం రెండు లక్షల రూపాయల విరాళం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సామిలేటి రంగారావు, మామిడి కొండలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ ముందంజ



అంగన్‌వాడీ కేంద్రానికి నీటి ట్యాంకు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

మునగాల : సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ ముందంజలో ఉంటుందని ఆ క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి తెలిపారు. గురుమూర్తి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ముకుందాపురంలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. మండల కేంద్రంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రానికి ఓవర్ హెడ్ ట్యాంకు బహూకరించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి సిమెంట్ బెంచీలు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, కోశాధికారి అర్వపల్లి రామారావు, లోకేష్, శ్రీనివాస్, వెంకన్న, రమేష్, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఓజో ఫౌండేషన్ చేయూత

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సత్తారపు వీరయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు బాధిత కుటుంబానికి ఆ ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకన్న ద్వారా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఓజో సభ్యులు సుధాకర్, శివశంకర్, వీరస్వామి, సాయిబాబా పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య



కోదాడఅర్బన్ : పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్ : చింతిర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నేరేడుచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్

కోదాడఅర్బన్ : శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికత వైపు పరుగులు తీస్తున్నాయని, సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం కోదాడలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో మన పట్టణం–మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో విద్యారంగం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో గురుకుల పాఠశాలను నెలకొల్పుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. అనంతరం నియోజకవ ర్గ పరిధిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

కోదాడరూరల్ : విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో గల బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, మౌలిక వసతులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్క నాటి నీరు పోశారు. ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, ఎంఈఓ సలీంషరీఫ్, సర్పంచ్ ఆంధ్రజ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వీరబాబు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు

గరిడేపల్లి : ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో హిందీ బోధనకు వలంటీర్ జీతభత్యం నిమిత్తం రూ.25 వేలు అందజేసిన ఎంపీటీసీ స్వప్నవెంకట్‌రెడ్డి, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వెంకట్రాంపురం సర్పంచ్ రామకృష్ణను ఎమ్మెల్యే సత్కరించారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంఈఓ శత్రునాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, ఉపసర్పంచ్ సైదాబిరాజ మహ్మద్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ నగేష్, కార్యదర్శి రేణుక, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

నేరేడుచర్ల : తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రామాపురంలో గల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే కల్లూరు గ్రామంలోని పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులతో ప్రైవేటు పాఠశాలలు ఒక్కొక్కటిగా మూతపడే అవకాశం ఉందన్నారు. అనంతరం కల్లూరులో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కల్లూరు గ్రామానికి 2 కోట్ల 18 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ నాగవేణి, ఎస్‌ఎంసీ చైర్మన్ సైదులు, లింగయ్య, ఎంపీడీఓ శంకరయ్య, ఆర్‌ఐ నర్సయ్య, హెచ్‌ఎంలు వెంకటప్పయ్య, వెంకటనర్సయ్య తదితరులున్నారు.

మన ఊరు– మన బడితో పాఠశాలల అభివృద్ధి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకంతో పాఠశాలలను సత్వరం అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని కిష్టాపురం, చింత్రియాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయా పాఠశాలల్లో మన ఊరు – మన బడి పథకం ద్వారా రూ.25.76 లక్షలతో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభించారు. విద్యార్థులకు యూనిఫాం, రాగిజావ, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

'మన ఊరు– మనబడి'తో కొత్త శోభ

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు– మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలు కొత్త శోభను సంతరించుకున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్లీపురం ఎంపీపీఎస్ పాఠశాలలో మన ఊరు– మన బడి పథకం కింద మంజూరైన రూ.26లక్షలతో చేపట్టిన, అదనపు తరగతి గదులు, వంట గది, ప్రహరీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, సర్పంచ్ కోలపూడి వెంకయ్య, ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్, మాజీ సర్పంచ్ కుందూరు పాపిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ కృషితో బడులు బలోపేతం

పాలకవీడు : తెలంగాణ రాష్ట్రం అవతరించిన అనతి కాలంలో సీఎం కేసీఆర్ కృషితో బడులు బలోపేతం అయ్యాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని బొత్తలపాలెం గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మన ఊరు– మన బడి ద్వారా నిర్మాణం పూర్తైన పాఠశాల భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొద్ది రోజుల్లో గుడుగుంట్లపాలెంలో బీసీ గురుకుల పాఠశాల నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, ఎంపీడీఓ వెంకటాచారి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంఈఓ చత్రునాయక్, సర్పంచ్ బోగాల వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలు దేశానికే ఆదర్శం

చిలుకూరు : తెలంగాణ గురుకుల పాఠశాలలు దేశానికే ఆదర్శమని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, ప్రధానోపాధ్యాయుడు అన్నపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులను సర్పంచ్ ఆదూరి పద్మకోటయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెండెం ఎల్లయ్యలు ప్రారంభించారు. విద్యార్థులకు రాగి జావ, పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సీవీరావు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బుచ్చారావు, కేవీ సత్యనారాయణ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కళావతి, సువర్ణ, చంద్రకళ, నాగలక్ష్మి, వీరారెడ్డి, బాబు పాల్గొన్నారు.

ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి అన్నారు. విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని లింగగిరిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోటిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్, ఉపసర్పంచ్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

కోదాడరూరల్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కూచిపూడి సర్పంచ్ శెట్టి సురేష్, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కూచిపూడి ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరించారు. రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంను ప్రారంభించి, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. హెచ్‌ఎం సుధాకర్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ రజిని, అబ్దుల్‌నబీ, రామారావు, నాంచారయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తోందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్, ఎస్సీ క్యాంపు ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాగిజావ, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఎంఈఓ సైదానాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు రాధాదుర్గ, యతపతిరావు, ఎస్‌ఎంసీ చైర్మన్లు ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థల దాతకు సన్మానం

మోతె : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతె ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాత బొక్క వీరారెడ్డి, సత్యావతిలను సర్పంచ్ మెట్టు అలివేలు, ఎంపీటీసీ పగడాల విద్యావతి, ప్రధానోపాధ్యాయుడు ఎస్.తిర్మలరెడ్డిలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ స్వరూప, పంచాయతీ కార్యదర్శి కల్పన, ఉపాధ్యాయులు కృష్ణవేణి, సరిత, రమణ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలను మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అందజేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, హెచ్‌ఎం వై.శ్రీనివాస్, నాయకులు రమేష్‌బాబు, శ్రీరాంరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ సైదమ్మ, ఉపాధ్యాయులు నరసకుమారి, పద్మ, సైదులు, బషీర్‌ఖాన్ పాల్గొన్నారు.

పుల్లంబండతండాలో...

పుల్లంబండతండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సెయింటాన్స్ పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్, వీవీ హైస్కూల్, చౌటపల్లి, పెదవీడు, రఘునాథపాలెం, వరదాపురం, భీల్యానాయక్‌తండా తదితర ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. అంత్యాతండా మండల పరిషత్ పాఠశాలలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్‌గోవింద్‌నాయక్, హెచ్‌ఎం మస్తాన్‌లు విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీపీ పద్మసైదేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు రాగి జావ పంపిణీని ప్రారంభించారు. యూనిఫాం, పుస్తకాలు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెల్లబెల్లి సర్పంచ్ వెంకటనర్సయ్య కోరారు. మంగళవారం ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.భీక్షం, సీఆర్పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ పద్మ



చిలుకూరు : ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎంపీపీ, హెచ్‌ఎం



మఠంపల్లి : అంత్యాతండాలోని పాఠశాలలో రాగిజావ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



మోతె : పాఠశాల భవన స్థల దాతను సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, హెచ్‌ఎం

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలో అనుమతులు లేని అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు తేజావత్ రాజానాయక్, జక్కుల వీరయ్య, కోతి సంపత్ రెడ్డిలు కోరారు. మంగళవారం వారు మున్సిపల్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 30 ఎకరాల్లో అక్రమంగా వెంచర్లు వెలిశాయని తెలిపారు. డీటీసీపీ అనుమతులు లేకుండా నాలా అనుమతులతో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రామస్వామి గట్టుకు వెళ్లే దారిలో ఉన్న వెంచర్‌లో మున్సిపాలిటీకి చెందిన 2,300 గజాల లేఅవుట్ స్థలం మాయం చేశారని, ఆ స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

నాన్ టీచింగ్ సిబ్బంది నిరసన

నడిగూడెం : కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అరుణోదయ జిల్లా అధ్యక్షుడు కామల్ల సుందరయ్య, కె.అనూష, జ్యోతి, వెంకటమ్మ, రాములమ్మ, సౌందర్య, భద్రమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వినతి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు ఎస్‌కె మోహిన్, డి.జగన్ కోరారు. మంగళవారం వారు తహసీల్దార్ జయశ్రీ, ఆర్డీఓ కార్యాలయ డీఏఓ ప్రకాష్‌లకు వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకొని వాటికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులందరికీ రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలి

మునగాల : దరఖాస్తు చేసుకున్న బీసీ కుల వృత్తిదారులందరికీ రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ ఆర్థిక సాయం దరఖాస్తుకు ఆన్‌లైన్ సర్వర్ రావట్లేనందున, దరఖాస్తుకు గడువు పెంచాలన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశీ, బత్తుల కిరణ్, గడ్డం గోపి, సాయి, లక్షణ్, లోకేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

గరిడేపల్లి : వికలాంగుడిపై అనుచిత వాఖ్యలు చేసిన కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఈనెల 12న మిర్యాలగూడ నుంచి కోదాడకు వెళ్తున్న కోదాడ డిపో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో గుర్రం నరేష్‌రెడ్డి అప్పన్నపేట స్టేజీ వద్ద నిలుపుదల చేయాలని డ్రైవర్, కండక్టర్‌ను కోరగా మా ఇష్టం వచ్చిన దగ్గర బస్సు ఆపుతాం, మీరు అపమన్న చోట ఆపమని అంటూ దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులు స్పందించాలని కోరారు. ఆ సంఘం నాయకులు గుర్రం నరేష్‌రెడ్డి, కుర్ర గోపి యాదవ్, నాగమణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ దమనకాండను ఖండించాలి



హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

హుజూర్‌నగర్ : త్రిపుర రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం సీపీఎం కార్యకర్తలు, నాయకులపై సాగిస్తున్న దమనకాండను అన్ని వర్గాలు ప్రజలు ఖండించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నాగారపు పాండు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డిలు కోరారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు మంగళవారం పట్టణ, మండల తెలంగాణ రైతు సంఘం, ప్రజా సంఘాలు, సీపీఎం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిపురలో రెండవసారి బీజేపీ అధికారంలోకి రాగానే గతం కంటే దాడులు ఉధృతం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై రాజ ద్రోహం, దేశద్రోహ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు పార్టీలు ఏకమై బీజేపీని ఓడించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు దుగ్గి బ్రహ్మం, పి.హుస్సేన్, టి.యోనా, ఆర్.మురళి, ఐ.త్రివేణి, పి.వెంకటరెడ్డి, పి.వీరబాబు, వీరమల్లు పాల్గొన్నారు.

కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా



కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ ఎంఎల్ ఎన్‌డీ నాయకులు

కోదాడ : కోదాడ డివిజన్‌లో అర్హులందరికీ 126 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు నిర్మాణానికి రూ.10 లక్షల సాయం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పలువురు పేదలు కోదాడలోని రంగా థియేటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓకు అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, రామోజీ, వీరబాబు, శ్రీకాంత్, నాగమణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంపు

మోతె : మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో మంగళవారం అంగవైకల్యం కలిగిన 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు ప్రతి మంగళవారం ఏర్పాటు చేయనున్నట్లు ఫిజియోథెరపిస్టు కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు రవి, రమణ, పీఎస్ హెచ్‌ఎం తిర్మలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

మునగాల : రైతులు పచ్చిరొట్ట ఎరువు కోసం వినియోగించే జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బి.అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల మండలానికి 79.8 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు మంజూరయ్యాయని, 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 2407.50 కాగ రూ.1564.80 సబ్సిడీ పోను రైతులు రూ.842.70 చెల్లించి తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు జత చేసిన దరఖాస్తుతో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంప్రదించాలన్నారు.

నేడు రంగన్న గుడిలో ఆధ్యాత్మిక దినోత్సవం

కోదాడఅర్బన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కోదాడలోని శ్రీ గుంటి రఘునాథస్వామి దేవాలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేష్, ఈఓ తుమ్మల వెంకట చలపతి, ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ హాజరవుతారని తెలిపారు. షేకు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

రూ. లక్ష రుణమాఫీ హామీని అమలు చేయాలి



మునగాలలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

మునగాల : రూ.లక్ష లోపు ఉన్న రైతుల పంట రుణాలను మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మునగాలలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ రూ.లక్ష లోపు ఉన్న పంట రుణాలను మొత్తం మాఫీ చేస్తామని చెప్పి నేటివరకు మాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి డి.స్టాలిన్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్, శ్రీనివాసరెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం 2018 సాధారణ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ మాట్లాడుతూ హామీని అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, శంభయ్య, రాము, కోటయ్య, ప్రమోద్, మూరానాయక్, కోట్యా, వినోద్, సైదా, రవి, మాలతి తదితరులున్నారు.

గరిడేపల్లి : సీఎం కేసీఆర్ 2018లో ఇచ్చిన లక్ష రూపాయల రుణ మాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్తీక్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ మాట్లాడుతూ రుణ మాఫీ కాకపోవడంతో రైతులకు బ్యాంకుల్లో కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల సైదయ్య, భిక్షం, సోమయ్య, శ్రీనివాస్, హుస్సేన్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, సందీప్, మోహన్‌రెడ్డి, సైదిరెడ్డి, మహేష్ తదితరులున్నారు.

శ్రీహరిరెడ్డికి నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా కృష్ణారెడ్డి కుమారుడు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీహరిరెడ్డి మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని పలు పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ అలివేలుమంగమ్మ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, చిన్నపరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, పాండురంగారావు, రామారావు, ధనమూర్తి, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.